క్లుప్తంగా

పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులు

లింగాల: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పీఎంకేఎస్‌వై నిధుల ద్వారా చేపట్టే పండ్ల తోటల పెంపకానికి సన్న, చిన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎస్టీ, ఎస్సీలకు వంద శాతం, ఇతరులకు 90 శాతం సబ్సిడీ డ్రిప్‌లు ఇవ్వడం జరుగుతుందని ఏఓ తెలిపారు. గుంతలు తీయడం మొదలుకుని మొక్కల సరఫరా, నాటిన మొక్కల సంరక్షణ, ఎరువులు, వాచ్‌అండ్ వార్డుకు నిధులు ఇవ్వడం ఇలా మూడేళ్ల పాటు నిర్వహణను ప్రభుత్వమే భరిస్తుందని ఏఓ తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల చివరి వరకు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శి, ఏపీఓ, ఎఫ్‌ఏ, ఏఈఓ, ఉద్యాన అధికారిని సంప్రదించాలని సూచించారు.

రైతులకు అందుబాటులో అద్దె ట్రాక్టర్

వెల్దండ: మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో రైతులకు అందుబాటులో ట్రాక్టర్‌తో పాటు వ్యవసాయ పరికారులు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఏడాది వ్యవసాయానికి ఉపయోగపడేలా మహిళా సమాఖ్య వారు ట్రాక్టర్‌ను రైతులకు అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. మార్కెట్‌లో లభించే ధరలకంటే మహిళ సమాఖ్య వారు తక్కువ ధరలకు ట్రాక్టర్‌ను అద్దెకు ఇస్తున్నారు. పత్తి పంటలకు మందులను పిచికారీ చేసేందుకు స్ప్రేపంపు, రూటవేటర్, కలుపుయత్రం, కల్టివేటర్ తదితర పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఏపీఎం రాములునాయక్ పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గృహనిర్మాణానికి భూమిపూజ



కల్వకుర్తి రూరల్: ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మండలంలోని పంజుగులకి చెందిన నీలమ్మ అనే నిరుపేద మహిళా ఇంటి నిర్మాణానికి ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు భూమిపూజ చేశారు. ఇటీవల ఉప్పల వెంకటేష్ పంజుగులకి వచ్చిన సందర్భంగా నీలమ్మకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని గ్రామానికి చెందిన గణేష్ విజ్ఞప్తి మేరకు ఇంటి నిర్మాణానికి అంగీకరించారు. ఇంటి నిర్మాణానికి జరిగిన భూమిపూజలో గణేష్, గోపాల్, వెంకటేష్, బాలయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి కృషి



అచ్చంపేట రూరల్: ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, వార్డు కౌన్సిలర్ల సహకారంతో వార్డుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ నర్సింహాగౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయా వార్డుల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. కాలనీల ప్రధాన సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, రమేష్ పాల్గొన్నారు.

కొలువుదీరిన పీర్లు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆయా మసీదుల్లో పీర్లు కొలువుదీరాయి. ఈ నెల 29న నిర్వహించే మొహర్రాన్ని పురస్కరించుకుని గ్రామాల్లోని మసీదులను విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు చావిడి ఎదుట అలాయి తవ్వి సిద్ధం చేశారు. మతసామరస్యానికి ప్రతీకగా పీర్ల పండుగ ఐక్యమత్యంగా జరుపుకొంటారు.

సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక

ఊర్కొండ: సీఐటీయూ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అంకూరి పరశురామ్, ఉపాధ్యక్షుడిగా జి.ఆంజనేయులు, కార్యదర్శిగా పి.ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా బి.భిక్షపతి తిరుపతయ్య, కోశాధికారిగా బుద్దుల జంగయ్య, కార్యవర్గ సభ్యులుగా నరసింహ, కృష్ణయ్య, యాదయ్య, అలివేల, వెంకటమ్మ, కమిటీ సభ్యులుగా బాలస్వామి, సంజన్న, జంగయ్య, చెన్నయ్యను ఎన్నుకున్నారు.

మెస్‌చార్జీల పెంపుపై హర్షం

కొల్లాపూర్: హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుపై బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకులు డి.శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. సమావేశంలో పయాజ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

వంతెనలు లేక ఇక్కట్లు

- భారీ వర్షాలకు నిలిచిపోతున్న రాకపోకలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



లింగాల నుంచి పద్మన్నపల్లి బైపాస్ మార్గంలో వంతెన లేని వాగు

లింగాల: మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాల వెంట వంతెనలు లేకపోవడంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్డు మార్గాల మధ్యలో పెద్ద కల్వర్టులు ఉండటం, వర్షాలకు కల్వర్టుల్లో భారీగా నీరు పారుతూ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బైపాస్ మార్గాలతో పాటు ప్రధాన మార్గాల్లో సైతం కల్వర్టులపై కాజ్‌వేలు, లేదా వంతెనలు లేకపోవడంతో సమస్యలు ఎదుర్కొంటున్నారు.

నిర్మించాల్సిన మార్గాలు

మండల కేంద్రం నుంచి చెన్నంపల్లి ద్వారా పద్మన్నపల్లి మార్గంలో, అదే విధంగా లింగాల నుంచి పద్మన్నపల్లికి బైపాస్‌లో, అవుసలికుంట నుంచి శాయిన్‌పేట, పద్మన్నపల్లి నుంచి పాతదారారం, అప్పాయపల్లి మార్గంలో మలుపు మైసమ్మ వద్ద, ఎర్రపెంట వెళ్లే మార్గంలో పలు కల్వర్టులపై వంతెల నిర్మాణాలు చేయాల్సి ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పద్మన్నపల్లి సమీపంలో, అంబట్‌పల్లి నుంచి రాయవరం బైపాస్ మార్గాల వెంట రైతులు పొలాలకు వెళ్తుంటారు. కాగా వర్షాకాలంలో ఆయా మార్గాల్లో భారీ కల్వర్టుల ద్వారా నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రైతులు పొలాలకు చేరుకునేందుకు నానాతంటాలు పడుతున్నారు. కల్వర్టులపై వంతెలను నిర్మించి ఇబ్బందులు తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.



అవుసలికుంట–అంబట్‌పల్లి వెళ్లే మార్గంలో ప్రయాణికుల అవస్థలు(ఫైల్)

ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం..

లింగాల నుంచి పద్మన్నపల్లి వెళ్లాలంటే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చెన్నంపల్లి–పద్మన్నపల్లి మార్గంలోని వాగుపై వంతెన లేకపోవడంతో భారీ వర్షాలు వస్తే వాగు ఉధృతంగా ప్రవహిస్తే రాకపోకలు నిలిచిపోతున్నాయి. పద్మన్నపల్లి బైపాస్ మార్గంలో రెండు వాగులపై వంతెనలు నిర్మించాలి.

– రాజునాయక్, పద్మన్నపల్లి

ప్రతిపాదనలు పంపించాం..

మండలంలోని పంచాయతీ రాజ్ శాఖకు చెందిన కొన్ని మార్గాల్లోని కల్వర్టులపై కాజ్‌వేలు, వంతెనల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి ఆమోదం వస్తే పనులు చేపట్టడానికి అవకాశాలు ఉన్నాయి. త్వరలో కొన్ని మార్గాల్లో పనులు ప్రారంభమయ్యే వీలుంది.

– భాషునాయక్, డీఈ, పంచాయతీరాజ్ శాఖ

మణిపూర్ హింసాకాండను వెంటనే ఆపాలి



నిరసన వ్యక్తం చేస్తున్న పరశురాములు

ఉప్పునుంతల: మణిపూర్ హింసాకాండను వెంటనే ఆపాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మల డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మణిపూర్ హింసపై నిరసన తెలిపారు. మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. రెండున్నర నెలలుగా సాగుతున్న ఈ హింసాకాండలో 200 మంది చనిపోయినా పీఎం నరేంద్రమోదీ స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

కల్వకుర్తి రూరల్: మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను వెంటనే ఆపాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పరశురాములు డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సామాజిక సంఘాలతో కలిసి హింసను ఆపాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మణిపూర్‌లో ఆదివాసీలైన మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు సాగుతున్నా... రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసి హత్యచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్న, అశోక్, జగన్, కుర్మయ్య, పాండూ, శ్రీనివాసులు, కె శ్రీనివాసులు, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి



మాట్లాడుతున్న సంఘం నాయకులు

కొల్లాపూర్: వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి బోయ హక్కుల పోరాట సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మీనుగ పరశురామ్ నాయుడు, గౌరవ అధ్యక్షుడు వెంకటేష్‌నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్‌లో వాల్మీకి బోయలు సమావేశమయ్యారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. బోయలను సీఎం కేసీఆర్ మోసం చేశారని వారు ఆరోపించారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, బోయలను బీసీ బంధు పథకానికి అర్హులుగా ప్రకటించాలన్నారు. సమావేశంలో నాయకులు హన్మంతు, వెంకటస్వామి, రాజేష్, బాలకృష్ణ, శేఖర్, రాజు, నర్సింహ నాయుడు తదితరులున్నారు.

అంబట్‌పల్లిలో క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్ రవిశంకర్

లింగాల: మొహర్రం పురస్కరించుకుని మండల పరిధిలోని అంబట్‌పల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం ఏపీఎల్ సీజన్–2 క్రికెట్ పోటీలు ప్రారంభించారు. పోటీలను సర్పంచ్ రవిశంకర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పోటీలను స్నేహపూర్వకంగా జరుపుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ పోటీల్లో మొత్తం 5 జట్లు పాల్గొంటున్నాయని, విజేతలకు దాతల సహకారంతో బహుమతులను అందజేస్తామని నిర్వాహకులు మన్సూర్, భూపాల్‌రాజు, ఆవుల సాయి, శివారెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జనార్దన్, పీఏసీఎస్ డైరెక్టర్ రాజు, మాధవులు గౌడ్, రమేష్, సాయిరెడ్డి, బంగారయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల అభివృద్ధికి కృషి చేయాలి

చారకొండ: ముదిరాజుల అభివృద్ధికి సంఘంలో ప్రతిఒక్కరూ కృషిచేయాలని సంఘం అధ్యక్షుడు రవి పిలుపునిచ్చారు. మండలంలోని జూపల్లిలో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మూడు నేలలుగా సంఘంలో చేసిన పనులు, ప్రభుత్వం పంపిణీ చేసిన చేపపిల్లల వితరణ, ద్విచక్రవాహనాలు తదితర వాటిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలని కోరారు. తద్వారా అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు దేవేందర్, శ్రీను, రామచంద్రి, జంగయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

తెలకపల్లి: మండల పరిధిలోని పెద్దపల్లికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం మండల పరిధిలోని పెద్దపల్లికి చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఇతర పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి పార్టీలో చేరుతున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి పూర్తి మద్దతు తెలిపి అండగా ఉంటామన్నారు. పెద్దపల్లికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

కార్మికులకు వైద్య పరీక్షలు

కొల్లాపూర్: కార్మిక శాఖ ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లోని మున్సిపల్ భవనంలో ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. లేబర్ ఇన్సూరెన్సులు చేయించుకున్న కార్మికులకు వైద్యపరీక్షలు చేశారు. కార్మిక సంఘం నాయకులు బిజ్జ రమేష్ వైద్య పరీక్షలను పర్యవేక్షించారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

అమ్రాబాద్: మండలంలోని ఎమిరెడ్డిపల్లికి చెందిన చిక్కుడు సత్యనారాణ(38) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.. మరోవ్యక్తి అనిల్ తీవ్రగాయాలపాలయ్యాడు. సత్యనారాయణ కుటుంబాన్ని ఆదివారం అమ్రాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ పరామర్శించారు.

అండగా ఉంటాం..

కొల్లాపూర్: మండలంలోని మొలచింతపల్లిలో ఇటీవల మృతిచెందిన శ్రీపురం మహేష్ కుటుంబాన్ని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం పరామర్శించారు. వారి కుటుంబానికి ఆయన సానుభూతి తెలియజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఆయన వెంట సర్పంచ్ కొమ్మ రాజుయాదవ్, హన్మంతునాయక్, కొమ్మ వెంకటస్వామి యాదవ్ తదితరులున్నారు.

జెడ్పీచైర్‌పర్సన్‌కు సన్మానం



తెలకపల్లి: వికారాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్‌రెడ్డి ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలకపల్లి ఎంపీటీసీలు విజయలక్ష్మి, లక్ష్మమ్మ జెడ్పీచైర్‌పర్సన్‌ను ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిళా అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ సునీత అన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, లక్ష్మమ్మతో పాటు పలువురు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె

తమ హక్కులను సాధించుకోవడానికి పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరింది. నిత్యం కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికులు సమ్మెలో కూర్చున్నారు. ఆదివారం మోకాళ్లపై నిలబడి నినాదాలు చేశారు. తమపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు

నాగర్‌కర్నూల్ రూరల్: గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న వారికి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందికొండ గీత మాట్లాడారు. కార్మికులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లింగాలలో సీపీఎం డివిజన్ కమిటీ సభ్యులు వర్ధం సైదులు మద్దతు తెలిపారు.

- కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి సంఘీభావం తెలిపారు.

– 'సాక్షి' నెట్‌వర్క్



వెల్దండలో...



ఉప్పునుంతలలో..



కల్వకుర్తిలో సంఘీభావం తెలుపుతున్న ఆచారి



తెలకపల్లిలో..



తాడూరులో మాట్లాడుతున్న ఆర్. శ్రీనివాసులు



లింగాలలో మాట్లాడుతున్న వర్ధం సైదులు

పశువుల తరలింపుపై అధికారుల విచారణ



విచారణ చేస్తున్న అధికారులు

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని పశువుల సంత నుంచి అక్రమంగా పశువులను పశువధశాలకు తరలిస్తున్నారని డయల్ 100కు ఫోన్‌కాల్ రావటంతో సంబంధిత అధికారులు విచారణ నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని పశువుల సంత నుంచి పలు పశువులను అక్రమంగా వధశాలకు తరలిస్తున్నారని ఫోన్ రావటంతో పోలీసులు అక్కడకు చేరుకుని పశువైద్యాధికారి జగదీశ్వరికి సమాచారం ఇచ్చారు. పశువులను పశువధశాలకు తరలించటంపై పశువైద్యాధికారి విచారణ చేసి రిపోర్టు తయారు చేస్తామని తెలిపారు. ఇదే విషయమై ఎస్‌ఐ రమేష్‌ను వివరణ కోరగా... ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందితే విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

రాజ్యాధికారం దిశగా పయనిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న పసుపుల రామకృష్ణ

కొల్లాపూర్: రాజ్యాధికారం దిశగా బహుజనులు పయనించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుపుల రామకృష్ణ పార్టీ నాయకులకు సూచించారు. ఆదివారం కొల్లాపూర్‌లోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో బీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. బెహన్‌జీ మాయవతి ఆదేశానుసారం బీఎస్పీని గ్రామాల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వాన్ని బలపర్చాలని, వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థుల గెలుపుకోసం శ్రమించాలన్నారు. సమావేశంలో బీఎస్పీ ఈసీ మెంబర్ గగనం శేఖరయ్య, జిల్లా అధ్యక్షుడు బండి పృథ్వీరాజ్, నియోజకవర్గ అధ్యక్షుడు మునిస్వామి, గౌరవ అధ్యక్షుడు వెంకటేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

'అవకాశం ఇవ్వండి'



వృద్ధుడితో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెంట్లవెల్లి: కొల్లాపూర్ నియోజకవర్గంలో బీజేపీకి ఒక్క అవకాశం ఇచ్చి ఎల్లేని సుధాకర్‌రావును ఎమ్మెల్యేగా ఆశీర్వదించండని పెంట్లవెల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ప్రసాద్ ఆధ్వర్యంలో గడప గడపకు బీజేపీ, ఇంటింటికీ ఎల్లేని కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేపట్టారు. మండలంలోని మాధవస్వామి నగర్, మంచాలకట్ట గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం లేకున్నా కొల్లాపూర్ చిరకాల స్వప్నం అయిన సోమశిల, సిద్ధేశ్వరం వంతెన, జాతీయ రహదారి, విద్యార్థుల భవిష్యత్ కోసం ఎల్లేని సుధాకర్‌రావు ఎంతో పాటుపడ్డారని, అలాంటి వ్యక్తిని కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మూలె వెంకటేష్, ఖలీల్, వెంకటస్వామి, శ్రీహరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

అచ్చంపేట రూరల్: అచ్చంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను ఆదివారం పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవని సతీష్‌మాదిగ మాట్లాడారు. మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఇళ్ల పట్టాలు ఇచ్చి లాక్కున్నారని ఆరోపించారు. లబ్ధిదారులు ఎవరూ కూడా ఆ ఇళ్లలో ఉండటం లేదన్నారు. లబ్ధిదారుల నుంచి ఎమ్మెల్యే బాలరాజు బలవంతంగా పట్టాలను లాక్కుని ఇతరులకు అమ్ముకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు. అలాగే హాజీపూర్‌లో 30 ఇళ్ల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిందన్నారు. ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయించడం తగదన్నారు. బీజేపీ నాయకులు మంగ్యానాయక్, బాలాజీ, రేణయ్య, జానకి, కమలమ్మ, రామకృష్ణ పాల్గొన్నారు.

ఉప్పునుంతల: అచ్చంపేటలోని డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలనకు వెళ్తున్న మండల బీజేపీ నాయకులను ఆదివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సొంత పూచికత్తుపై వదిలిపెట్టినట్లు ఎస్‌ఐ గురుస్వామి తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో బీజేపీ మండల నాయకులు ఎల్లయ్యయాదవ్, మహేష్ యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీశైలం, శ్రీనివాసులు, శేఖర్ తదితరులు ఉన్నారు.

నేడు ధర్నా

నాగర్‌కర్నూల్: డబుల్ బెడ్రూం ఇళ్లను కట్టి పేదలకు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దిలీప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వవిద్యార్థులు

ఉప్పునుంతల: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో 1992–93 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ ద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు క్షేమ సమాచారం, ప్రస్తుతం చేస్తున్న పని, కుటుంబ పరిస్థితి తదితర విషయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకుంటున్న సమయంలో తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుని సంతోషంగా గడిపారు. ఆనాటి గురువులు మాణిక్యప్రభు, కాశన్న, విశ్వనాథం, హన్మంతరెడ్డి, చందా హుస్సేన్‌లను సన్మానించారు. ఏడుకొండలు, శేఖర్, బచ్చన్న, బక్కయ్య, బురాన్, సైదులు, సురేష్, కవిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థిక సాయం

బిజినేపల్లి: మండలంలోని గంగారానికి చెందిన గుంటి చిన్నయ్య ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందడంతో అతడి స్నేహితులు రూ.35,000 ఆర్థిక సాయాన్ని ఆదివారం ఉదయం అందజేశారు. 1996–1997 సంవత్సరానికి చెందిన గంగారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పదో తరగతి పూర్వ విద్యార్థులు ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుంటి చిన్నయ్య స్నేహితులు సుధీర్, సురేష్, సదానంద్, ఆంజనేయులు, శివలీల, మాన్యనాయక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

తెలకపల్లి: గడ్డంపల్లికి చెందిన ఉసేనమ్మకు చెందిన కట్టెకప్పు ఇల్లు కూలిపోయింది. వరుసగా వారం రోజులుగా ముసురు వర్షాలు కురవడంతో వర్షానికి నానిన కట్టెకప్పు ఇల్లు శనివారం రాత్రి ఉన్నట్టుండి కూలిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఉసేనమ్మ ఉండేందుకు ఇబ్బందిగా ఉందని అధికారులు, ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరింది. ఇల్లు లేక వర్షానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేసింది.

చెక్కు పంపిణీ

పెద్దకొత్తపల్లి: రాజీవ్ గాంధీ ప్రమాద బీమా చెక్కును ముష్టిపల్లికి చెందిన సురేష్ కుటుంబ సభ్యులకు అందజేశారు. సురేష్ ప్రమాదవశాత్తు మృతిచెందాడు. కాగా 2 లక్షల బీమా చెక్కును కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్వర్‌రావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కుర్మయ్య, ఎంపీటీసీ ఖాజ, శివతేజ, పరశురాం, రమేష్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.